ప్రకాశం జిల్లా తేది : 26.05.2023

స్ట్రాంగ్ రూములను తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ గరుడ్ సుమిత్ సునీల్ ఐపియస్ గారు

కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత మరియు బందోబస్తు ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు జారీ

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రైస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద మూడంచెల భద్రతను ఆదివారం జిల్లా ఎస్పీ గారు సందర్శించి, గార్డులు తనిఖీలు నిర్వహించారు. ఒంగోలు పార్లమెంట్, 8 అసెంబ్లీ సెగ్మెంట్స్ కు సంబంధించి ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూములకు పరిశీలించడంతో పాటు సంబంధిత రిజస్టర్స్ లో జిల్లా ఎస్పీ గారు సంతకం చేశారు.

స్ట్రాంగ్ రూమ్ ల వద్ద మూడంచెల భద్రత మరియు నలువైపులా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయటం జరిగిందని, కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు విధి నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యం లేకుండా 24x7 నిరంతరం పకడ్బందీగా గార్డు ప్రహర నిర్వహించాలని, ఏ చిన్న అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా సమర్ధవంతముగా విధులు నిర్వర్తించాలన్నారు.

4వ తేదిన కౌంటింగ్ దృష్ట్యా ట్రాఫిక్ రెగ్యులేషన్, వాహనాల పార్కింగుకు ప్రత్యేకంగా చర్యలు చేపట్టాలని, కౌంటింగు కేంద్రాలకు విచ్చేసే వివిధ పార్టీలకు చెందిన కౌంటింగు ఏజంట్లు వాహనాలను ప్రత్యేకంగా నిర్దేశించిన పార్కింగు ప్రాంతాలకు తరలించాలన్నారు.

కౌటింగు కేంద్రాలలోకి వెళ్ళే కౌటింగు ఏజంట్లును క్షుణ్ణంగా తనిఖీ చేయాలని,కళాశాల ప్రవేశ ద్వారం వద్ద విధులు నిర్వహించే పోలీసు అధికారులుమరియు సిబ్బంది కళాశాల లోపలకి వచ్చు ప్రతి ఒక్కరిని తనిఖీ చేయాలని, వారి గుర్తింపు కార్డులను పరిశీలించిన తర్వాత మాత్రమే లోపలికి అనుమతించాలని, కౌంటింగ్ కేంద్రాలలోకి అధికారులు, అభ్యర్థులు, ఏజెంట్లు వెళ్లేందుకు బ్యారీ కేడింగ్ చేపట్టాలన్నారు. వాహనదారులు ఇబ్బందులు పడకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని, కాషనరీ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కంట్రోల్ రూమ్, మీడియా పాయింట్ మరియు మౌలిక వసతుల ఏర్పాటులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు తెలియచేసారు.

జిల్లా ఎస్పీ గారు వెంట అడిషనల్ ఎస్పీ (క్రైమ్) శ్రీధర్ రావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు DSP యం కిషోర్ బాబు, AR డిఎస్పీ చంద్ర శేఖర్, సింగరాయకొండ సీఐ రంగనాథ్ మరియు ఇతర శాఖల అధికారులు ఉన్నారు.






Shot on OnePlus
Valluru, Andhra Pradesh 2024.05.26 11:33


Shot on OnePlus
montessori